APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 11-01-2025 | సంపుటి : 15 | సంచిక : 180 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

2లో



బస్సు టికెట్ ధరకే విమాన ప్రయాణం

2లో



## 28 మంది ఎమ్మెల్యేలపై పెదవి విరుపు

- నియోజకవర్గాలపై శీతకన్ను
- ప్రజలు, కార్యకర్తలకు దొరకరు
- వీరిలో 8 మంది పూర్తిగా దూరం
- ఎమ్మెల్యేల పనితీరుపై ముఖ్యమంత్రి సర్వే
- రెడ్, ఆరెంజ్, గ్రీన్ జోన్లుగా విభజన
- స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం
- రెడ్ జోన్లో ముగ్గురు, ఆరెంజ్ జోన్లో ఇద్దరు మంత్రులు!
- పద్ధతి మార్చుకోవాలని సూచించిన సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయ రేసులో మిగిలే అవకాశం

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలనుకుంటున్న అధికార పార్టీకి ఎమ్మెల్యేల పనితీరు పెద్ద అడ్డంకిగా మారిందా? పార్టీ ఎమ్మెల్యేల్లో దాదాపు 40 శాతం మంది నియోజక వర్గాలపై శీతకన్ను వేశారా? ఈ ప్రశ్నలకు ఔననే బదులు సమాధానం వినిపిస్తోంది ఆ పార్టీ వర్గాలు. ఇకనైనా ఆ ఎమ్మెల్యేలు తీరు మార్చుకోకుంటే స్థానిక ఎన్నికల్లో ఒకింత ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నెల 1న తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన మంత్రులు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేల తో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అందరి రిపోర్టు కార్డులు తన దగ్గర ఉన్నాయని చెప్పిన సంగతి తెలిసిందే! గత ఏడాది ఎలా గడిచినా ఇక మీదట నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలతో మమేకమై వారి సాధకబాధకాలు

మిగతా 2వ పేజీలో...

## రెడ్డి రెడ్డి వర్కౌట్ అయిందా?

- మనం మనం బరంపురమేనా?
- ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పింది ఏంటి? చేస్తున్నది ఏంటి?
- సర్కార్ మాటమీద నిలబడదా? మాట చెప్పడం తప్పడం అలవాటా?
- దిల్ రాజుసూట్ కేసులు ఇచ్చాడా? మంత్రులను కొనేశాడా? అన్న చర్చ
- దిల్ రాజు నిర్మించిన రెండు భారీ బడ్జెట్ సినిమాలు విడుదలకు రెడీ
- అంతన్నాడు ఇంతన్నాడు లింగరాజు అంపిల్ టూ జోకులు వేస్తున్న జనం



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన డైలాగ్ అప్పట్లో అందరు విన్నదేకదా! తానుముఖ్యమంత్రిగాఉన్నంతకాలం రాష్ట్రంలో బెనిఫిట్ షోలకుఅనుమతి ఇచ్చేది లేదని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఇందులో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. పుష్ప-2 సినిమా ఇష్యూ సందర్భంగా రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎంకు మంత్రులు జత కలిశారు. పుష్ప సినిమా ఇష్యూలో అల్లు అర్జున్ జైల్ కు వెళ్ళివచ్చారు. కేసు నడుస్తూనే వుంది. అయితే అల్లు అర్జున్ అరెస్ట్ సందర్భంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు మాత్రం ప్రస్తుతం చర్చ-నీయాంశంగా మారాయి. మంత్రులు అందరూ మూకుమ్మడిగా బెనిఫిట్ షోలు రద్దును సమర్థించారు. ఇక్కడి వరకు కథ బాగానే ఉంది. సీన్ కట్ చేస్తే ప్రొడ్యూసర్, తెలంగాణ ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు దిల్ రాజు ఎంట్రీ ఇచ్చారు. దెబ్బకు మొత్తం మారిపోయింది. ఇండస్ట్రీ ప్రముఖులను సీఎం వద్దకు తీసుకెళ్లారు. కలిశారు. ఇండస్ట్రీకి సహకారం పై చర్చించారు. అక్కడితో ఆ టాపిక్ ముగిసింది.

దిల్ రాజు నిర్మించిన రెండు భారీ బడ్జెట్ సినిమాలు విడుదలకు రెడీ?

సంక్రాంతి పండగ సందర్భంగా దిల్ రాజు నిర్మించిన రెండు భారీ బడ్జెట్ సినిమాలు విడుదల అవుతున్నాయి అందులో ఒకటి రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్. దాదాపు 3 వందల కోట్లుపెట్టిసినిమాను తెరకెక్కించారు. పెట్టిన పెట్టుబడి రావాలంటే టికెట్ రేట్లు పెంచాలి. లేదంటే బెనిఫిట్ షోలకి అనుమతి ఇవ్వాలి. ఇక్కడే తెలంగాణ ప్రభుత్వం చాకచక్యంగా వ్యవహరించింది. బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వకుండా టికెట్ రేట్లను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గేమ్ చేంజర్, సంక్రాంతికి వస్తున్నాం మూవీలకు టికెట్ ధరలు పెంపునకు

మిగతా 2వ పేజీలో...



## ఎర్రవల్లిలో కేసీఆర్‌ను కలిసిన కేటీఆర్

- ఏసీబీ విచారణ, పలు అంశాలు కేసీఆర్‌కు తెల్పిన కేటీఆర్
- రేసు రద్దువల్ల జరిగిన నష్టానికి సీఎంపై కూడా కేసు నమోదు చేయాలి
- చట్టపరంగా బాధ్యత వహించే సీఎస్‌కు ఎందుకు నోటీసు ఇవ్వలేదు?
- విచారణ అధికారుల్ని తను అడిగిన వివరాలు కేసీఆర్‌కు తెల్పిన కేటీఆర్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శుక్రవారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసు అంశాలను కేసీఆర్‌కు కేటీఆర్ వివరించారు. నిన్న జరిగిన ఏసీబీ విచారణతో పాటు పలు అంశాలను పార్టీ అధినేతతో కేటీఆర్ చర్చించారు. ఫార్ములా ఈ-కార్ రేస్‌కు సంబంధించి గురువారం ఉదయం ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. నలుగురు

మిగతా 2వ పేజీలో...



## కేటీఆర్‌ను కలిసి సారీ చెప్పాను!

- కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్
- అప్పుడు అసెంబ్లీలో ఆవేశంలో నోరు జారాను.
- అటు ఫార్ములా- ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి ఝలక్!
- ఫార్ములా-ఈ రావడంవల్ల పెరిగిన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్

2లో

## మీరు వెళతారా? నన్ను రమ్మంటారా?

- జిల్లా కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్!
- సమగ్ర తనిఖీల్లో అలసత్వం వహిస్తే తీవ్రచర్యలు
- 26 తర్వాత నేనే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తా!
- ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కలక్టర్లదే!
- ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కూడా సరిగ్గా మానిటర్ చేయలేరా?
- ఫీల్డ్ విజిట్ చేయాలన్న కామన్‌సెన్స్ కూడా లేదా!ఇంత అలసత్వమా?
- కులగణన సర్వే ప్రగతిపై కలెక్టర్లకు అభినందనలు
- ప్రతిష్టాత్మక పథకాలకు ప్రిపరేటరీ వర్క్!
- అనర్హులకు సంక్షేమ పథకాల కట్టడికి చర్యలు
- సామాజిక సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తుంది



**బ్యూరో చీఫ్ - నీలగిరివార్త :** జిల్లాల కలక్టర్ల సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తుందని స్పష్టంచేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కలక్టర్లదేనని, వారి పనితీరే ప్రభుత్వ పని తీరుకు కొలమానం అని అన్నారు. రిపబ్లిక్ డే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రూషియల్ డే కాబోతోంది. ఏడాది పాలన విజయోత్సవాల్ని వైభవంగా జరుపుకున్న రేవంత్ ప్రభుత్వానికి ఇది నెక్స్ట్ వెర్షన్ కాబోతోంది. రైతుభరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు ఇలాఅనేక పథకాల కు ఈనెల26ను ముహూర్తంగా పెట్టుకుని ముందుకెళ్తున్న సీఎం రేవంత్ ఆ పథకాల అమలును కూడా సీరియస్‌గా తీసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం (జనవరి 10) జరిగిన కలక్టర్ల సదస్సు కొత్త పథకాల అమలుపై దిశానిర్దేశం చేయడమే ఎజెండాగా సచివాలయం లోని ఏడో అంతస్తులో కలక్టర్లతో భేటీ అయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇందిరమ్మ

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

- ఫార్మూలా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు
- 700 కోట్లు ఎ క్కడ లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

**కరీంనగర్- నీలగిరివార్త :** ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా



అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం

మిగతా 2వ పేజీలో...



## బీసీ రిజర్వేషన్లు విద్యా,ఉద్యోగాలకు కూడా వర్తింపజేయాలి

- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- దీనివల్ల నైతేనే బీసీవర్గాల ప్రజలకు వాస్తవ సాధికారత సాధ్యం

2లో

## ఐదేళ్లలో చేయలేని పనులు.. ఆరు నెల్లలో చేసి చూపాం

- కూటమి ప్రభుత్వం ..ప్రభుత్వ విజయం
- ఈ బలం వల్లనే రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి
- తిరుమల ఘటనతో సంక్రాంతి సంబరాలకు బ్రేక్
- గోకులాలను సంరక్షించుకోవాల్సి ఉంది
- ప్రభుత్వ డెయిరీలను దెబ్బతీసిన జగన్
- పిఠాపురం పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ వెల్లడి



**కాకినాడ- నీలగిరివార్త :** తనకు పని చేయడం తప్ప విజయం గురించి తెలియదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అటువంటి తనకు పిఠాపురం ప్రజలు ఘన విజయం ఇచ్చారని.. తన గాయాలకి పిఠాపురం ప్రజలు మందు వేశారని కొనియాడారు. జన్మంతా పిఠాపురం ప్రజలకి రుణపడి ఉంటానని తెలిపారు. పిఠాపురం పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'మీ బలం వలన రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. నా గెలుపు ఆంధ్ర ఆత్మ గౌరవం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కావాలి. తిరుమలలో జరిగిన ఘటన బాధ కలిగించింది. సంక్రాంతి కి పిఠాపురం లో ఊరంతా పందిరి వేద్దాం అనుకున్నాను.. కానీ తిరుమల ఘటనతో తగ్గించి చేస్తున్నాను. కుదిరితే దసరా బాగా చేసుకుందాం.' అని డిప్యూటీ సీఎం తెలిపారు. 'ఓట్లు కోసం బుగ్గలు నిమరడం, తల కాయలు నిమరడం

మిగతా 2వ పేజీలో...

## గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ

- రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు
- బ్రాండ్ ఎపికి మళ్లీ మహర్దశ పట్టిస్తున్నాం
- నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సిఎం చంద్రబాబు నాయుడు





**గుంటూరు- నీలగిరివార్త :** గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన

మిగతా 2వ పేజీలో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 11-1-2025

03

## ఊర్లకు వెళ్లేవారు ఇళ్లకు తాళాలు వేసి వెళుతున్నట్లు పోలీస్ స్టేషన్లో తెలియజేయాలి



**పెద్ద దోర్నాల ఎస్ఐ. వి. మహేష్.**

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 10.

సంక్రాంతి పండుగ పర్వదినాకీ ఊర్లోకి వెళ్లేవారు తమ ఇళ్లకు తాళాలు వేసి వెళ్తున్నట్లు పెద్దదోర్నాల పోలీస్ స్టేషన్లో తెలియజేసి నట్లయితే, రాత్రి వేళలో తమ ఇళ్ల పరిధిలో పోలీసులు గస్తీ కాయడానికి అవకాశముంటుందని. ఎస్ ఐ వి.మహేష్ తెలిపారు. రాత్రి వేళలో పోలీసులు అనునిత్యము పోలీసులు గస్తీ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ నేపథ్యంలో చిన్నపాటి సీసీ కెమెరాలు కూడా అందుబాటులో ఉన్నాయని తమ ఇళ్ళ ముందు ఏర్పాటు చేసుకున్నట్లయితే అది మీ శరవాణి కి అనుసంధానం చేయడంతో ఎప్పటికప్పుడు మీ ఇంటిని పర్యవేక్షించుకోవచ్చని తెలియజేశారు. పెద్ద దోర్నాల పట్నము మొత్తం దాదాపు సీసీ కెమెరాల వలయంలో ఉందని రాబోవు రోజుల్లో డ్రోన్ కెమెరా ద్వారా కూడా పెద్ద దోర్నాల పోలీసులు గస్తీ నిర్వహించడం జరుగుతుందని ఎస్ ఐ.వి. మహేష్ తెలియజేశారు.

## చెంచు గిరిజనులు వీ డి వి ల ద్వారా అటవీ ఉత్పత్తు సేకరించి వాటి ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 10.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం లోని ఐటీడీఏ వెలుగు ఆధ్వర్యంలో జరిగిన వీ.డి.వి ద్వారా అటవీ ఉత్పత్తులు సేకరించి వాటి ద్వారా చెంచు గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందాలని ఐటీడీఏ పీ.ఓ. కె.వి. శివప్రసాద్ శుక్రవారం అన్నారు. ఐటీడీఏ వెలుగు కార్యాలయంలో జరుగుతున్న వీడివి శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. వి.ప్రసాద్ మాట్లాడుతూ చెంచు ప్రజలు వీడి వీకేల ద్వారా అటవీ ఉత్పత్తులు, నన్నారి, పాలగడ్డలు, సేకరించి వాటిని శరభత్తు తయారుచేసి వాటిని మార్కెట్ కింగ్ చేసుకోవడం వలన చెంచు గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతారని అన్నారు. చెంచులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి ఒక్క చెంచు గిరిజనుడు తమ పిల్లలను పాఠశాలకు పంపి బాగా చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిడి, కే.జీ.నాయక్, కమిటీ కోఆర్డినేటర్ కొండే పోగు. మోహన్ రావు, లాల అహ్మద్,చెంచు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దోర్నాల్లో బట్టు విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులపోటీలు





పెద్ద దోర్నాల నీలగిరి వార్త. జనవరి 10.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లో బట్టు విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు బహుమతులను అందజేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ విద్యతోపాటు, క్రీడల్లోనూ, ముగ్గుల పోటీలలోనూ మహిళలు ముందంజలో ఉన్నారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి, కాలేజీకి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను నా చేతుల మీదుగా అందజేసినందుకు బట్టు విద్యాసంస్థల చైర్మన్ బట్టు. రమణారెడ్డి, సుధాకర్ రెడ్డి లకు, కాలేజీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్టు. రమణారెడ్డి, బట్టు. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ భాష, స్ కె.బాబు, ఈదర. మల్లయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాలేజీ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి10

ఖమ్మం సారధి నగరంలో ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో సందడి చేశారు. భూక్య పెర్జిత్ విరాజ్ హరిదాసు గెటప్ లో ఆకట్టుకున్నాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్నేహప్రియ, డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్ద దోర్నాల మండలంలో సుడిగాలి పర్యటన చేసిన విద్యుత్ శాఖ మంత్రి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 10.





ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టేపాటి. రవికుమార్, మండల కేంద్రమైన పెద్దదోర్నాలో బండారు ఆదినారాయణ నిర్మించిన గోకుల షడ్ ను శుక్రవారం ప్రారంభించారు. అయిన ముక్కుల గ్రామములో రామాలయం పూజారి కాకర్ల. లక్ష్మి ప్రసాద్ వేదమంత్రాలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన మంత్రి గొట్టిపాటి. రవికుమార్ చేశారు. మోట్ల మల్లికార్జునపురంలో వెలసిన సిద్ధ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకొని ఆలయ పూజారి అశ్విని కుమార్ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరియు మల్లికార్జునపురం చెంచు గిరిజన గూడెంలో, చెంచు గిరిజనుల ప్రజలకు విద్యుత్తు అందించి. వారి సమస్యలు తీర్చడంతో పాటు, చెంచు గిరిజన ప్రజల సమస్యలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ కు నేరుగా మాటమంతి కార్యక్రమం ద్వారా తెలుసుకున్నారు. చెంచు గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ తో పాటు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తు ముల. అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు, దోర్నాల టిడిపి మండల కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మాబు, వి. ( లాయర్). కాశయ్య, దొడ్డ. శేషాద్రి, పొందుగుల. రామిరెడ్డి, బోళ్ల. బాలకృష్ణారెడ్డి, పొందుగుల. కోటిరెడ్డి, దానం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## మోట్ల మల్లికార్జునపురంలో ఉచిత వైద్య శిబిరం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 10.



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, మోట్ల మల్లికార్జున పురం, చెంచు గిరిజన గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ( మెడికల్ క్యాంపు) కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ( మెడికల్ క్యాంపు ) శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్, శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రపరుచుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతా లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గిరిజనులకు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి 45 మంది ఓపిలు వచ్చారని అన్నారు. చిన్నపిల్లలకు, పెద్దలకు, రక్త పరీక్ష లు నిర్వహించామని అన్నారు. పరీక్షలు చేసినవారికి, జ్వరం వచ్చిన వారికి, ఉచితంగా మాత్రలను పంపించేశామని తెలిపారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని గిరిజనులకు సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే డాక్టర్ ను సంప్రదించి, డాక్టర్ ఇచ్చిన మాత్రలు మాత్రమే వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ రాఘవేంద్ర, హెల్త్ సూపర్వైజర్ ( మహిళ ) షేక్. మస్తాన్ బీ, మలేరియా హెల్త్ సూపర్వైజర్ కందుల. ఇజ్రాయ్ ల్, ఏ.ఎన్.ఎం. లు, ఆశలు, వైద్య సిబ్బంది, చెంచు గిరిజను , తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 10.



ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, ముక్కోటి ఏకాదశి సందర్భంగా అయిన ము క్కల గ్రామంలో నీ రామాలయంలో సీతా రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి కి ఆలయ పూజారి కాకర్ల లక్ష్మీ ప్రసాద్ వేదమంత్రాలతో శుక్రవారం గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు . ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున గ్రామ ప్రజలందరూ రామాలయానికి వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. పర్వదినం సందర్భంగా కొండారెడ్డి కాలనీలోని రామాలయంలో ఆలయ అర్చకులు కాకర లక్ష్మి ప్రసాద్ వేదాశీర్వ చ నా లు పలికి, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ముక్కోటి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయ పూజారి కాకర్ల లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి పండుగ చాలా పవిత్రమైందని అన్నారు. విశేషమైన రోజు అని, వెంకటేశ్వర స్వామిని, లక్ష్మీ నరసింహ స్వామిని, సీతారాములను ఉత్తర ద్వారం నుం చి దర్శించుకునే రోజు అని అన్నారు. ఈరోజు స్వామిని దర్శించుకుంటే విశేషముగా ఆశీస్సులు ఇస్తారని భక్తుల నమ్మకమని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానము, సహా వైష్ణవ ఆలయాల్లో విశేషంగా పూజలు జరుగుతున్నాయని. ఇక్కడికి భక్తులు భారీగా తరలివచ్చారని. వారందరి కోరికలు నెరవేరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలందరి కీ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిట్యాల. రామ సుబ్బారెడ్డి, ముల్లంగి.శంకర్ రెడ్డి, చిట్యాల. శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల. నర్సిరెడ్డి, సానికొమ్ము,రామకొండ రెడ్డి,మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 10.





ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, దోర్నాల్లో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి నీ వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా లక్ష్మీ నరసింహ స్వామిని, మహిళ భక్తులు అధిక సంఖ్యలో దర్శనం చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో లక్ష్మీ నరసింహస్వామి దేవాలయమునకు వెళ్లి ఉత్తర ద్వార, స్వామిని దర్శించుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామి మూలవిరాటుకు గంధముతో, తులసి మాలలతో, పూలతో అలంకరించి ఆలయ పూజారి కొండవీటి. సుదర్శనాచార్యులు వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామికి శాశ్వత ఉభయదాతలుగా సంక. ప్రసన్న, సతీమణి సరోజ లు తులసి మాలలతో, వివిధ పుష్ప మాలలతో, అభిషేక అర్చనల తో ప్రధమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విష్ణు సహస్ర నామ పారాయణము నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి, లక్ష్మీదేవి, సహిత స్వామివారి ఉత్సవ విగ్రహాలను, సుగంధ పుష్పములతో అలంకరించి, ఉత్తర ద్వారా ప్రవేశం కల్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదములు స్వీకరించారు. దేవాలయాన్ని పూలమాలలతో క నుల పండుగ అలంకరించారు. లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థము క్యూలైన్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి దోర్నాల గ్రామంలో పురవీధులలో గ్రామోత్సవం డప్పుల తో, తాళ మేళాలతో, బాన సంచాలు కాల్చుకుంటూ రంగురంగుల విద్యుత్తు దీపాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవము నిర్వహించారు. దోర్నాల సాయిరాం సేవా సంస్థ భక్తుల ఆధ్వర్యంలో నగర సంకీర్తన, లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విష్ణు సహస్రనామాన్ని, లక్ష్మీదేవికి కుంకుమ అర్చనలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంక ప్రసన్న, సతీమణి సరోజ, మాజీ సర్పంచి హెచ్చ.హ ర గోపాలు, సాంబయ్య, బొగ్గర. రమేష్, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు



ఖమ్మం నీలగిరి వార్త జనవరి 10...

నేలకొండపల్లి కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి, కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమమే తుమ్మల ధ్యేయం



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 10

మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. ప్రజా సమస్యలన్నింటిని ప్రజా సర్కార్ పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచనల మేరకుసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 30,32.33, 34,36,47, 48 డివిజన్ లో పంపిణీ చేసాము,, తుమ్మల వివిధ కార్యక్రమాల్లో పని ఒత్తిడి కారణంగా రాలేకపోయారని, అందుకే చెక్కులను ఆలస్యం చేయకుండా సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని తమకు సూచించారని మేయర్ నీరజ వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మరియు క – 46 డివిజన్ కార్పొరేటర్ కన్నన్ లక్ష్మీప్రసన్న ఎస్టీ సేల్ అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్, రమేష్ గౌడ్, శ్రీశైలం, చట్టు మంగ,లింగం పల్లి సైదులు దేవత దివ్య, ముద్దు కృష్ణ, శ్రీను, అప్పల రవి టి రాం బాబు సాదే శంకర్ తురక వీరభద్రమ్పిడుగు మల్లికార్జున్పిడుగు ఉపేందర్ , బెడదమ్ సత్యనారాయణ, నల్లపు శ్రీనివాస్, బొమ్మ సైజులు,గూడెపు నాగరాజు మాజీ వార్డ్ నెంబర్ సింగం అంజయ్య బోజెడ్ల సత్యనారాయణ, %వాని% జాకీర్, కురుమ లింగస్వామి జానీ సురేషు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## వైద్య శిబిరానికి సహకరించిన సంపత్ యాదవ్ కు సన్మానం



**భీమదేవరపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్:**
హనుమకొండ జిల్లా ముస్తఫా పూర్ గ్రామంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఉచిత వైద్య శిబిరం ఏర్పాట్లకు సహకరించిన ముస్తఫాపూర్ గ్రామవాసి శ్రీపతి సంపత్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి వీరన్న నాయక్ ను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేవరపల్లి శాఖ వారు శుక్రవారం రోజున శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంగర ఎస్సై దివ్య, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా భీమదేరుపల్లి శాఖ గౌరవ అధ్యక్షుడు అరకాల అజయ్ కుమార్ మండల అధ్యక్షుడు కోంద్రాజు ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఉప్పుల సంపత్ కుమార్ ఉపాధ్యక్షులు గౌడ చంద్రబాబు సట్ల వెంకటేష్, మాడుగుల సంపత్ బొల్లంపల్లి చరణ్ రాజ్ వీరారెడ్డి గొర్రె బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**

వేములవాడ రాజన్న ఆలయంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని వేకువజామునే కలిసి దర్శించుకున్నారు ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం స్వామివారి పల్లకి సేవ పెద్ద సేవలో పాల్గొని తరించారు వైకుంఠ ముక్కోటి ఏకాదశి మహోత్సవ విశిష్టత ప్రవచన కార్యక్రమాల్లో పాల్గొన్నారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని భక్తులు దర్శించుకుంటున్నారు ధనుర్మాసంలో సూర్యుడు ధనస్సు లోకి ప్రవేశించిన సమయంలో వచ్చిన ఏకాదశిని వైకుంఠ ఏకాదశి చేరుకోవడం జరుగుతుందని అన్నారు భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలవడం వలన పుణ్యఫలాలు లభిస్తాయని తెలిపారు ఈ పర్వదినం సందర్భంగా లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకులు మనోహర్ రెడ్డి ఆలయ సిబ్బంది పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాజకీయ శిక్షణ తరగతులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
ఉన్న నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాజకీయ శిక్షణ తరగతులకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ఏఐసీసీ అగ్ర నాయకులు పాల్గొన్నారు, క్లాస్ నడుస్తున్నాయి. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ గురించి దేశంలో పరి పాలన గురించి నాగర్జునసాగర్ బుద్ధ విహార్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నునావత్ గణేష్ నాయక్, నరేష్ రాథోడ్, వినోద్ నాయక్, మధన్ లాల్ నాయక్,సాబావట్ సదర్ నాయక్,మాలోత్ ప్రకాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలి



**నీలగిరి వార్త:-**
వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భగా స్వర్ణగిరి లో నీ వేంకటేశ్వర స్వామి వారినీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి వేళ, మూడు కోట్ల దేవతల అనుగ్రహంతో మీ ప్రతి పని విజయవంతమవుతూ, ఆ దేవుడి ఆశీస్సులతో మీ జీవితంలో శుభాలు కలగాలని కోరుకుంటూ అందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల స్వప్న, వారి కుటుంబ సభ్యులు ఉప్పల సాయి తేజ , బచ్చా సతీష్,ఉదయ శ్రీ,సవిత్ పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన డివైడర్ తొలగింపు

**ప్రమాదాలకు ఇక చెక్**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి**

**మంత్రి చొరవతో టోల్గేట్ డివైడర్ తొలగింపు.**



**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 10**
మండల కేంద్రంలోని గత 20 సంవత్సరాల క్రితం నేషనల్ హైవే అథారిటీసీ వారు ఏర్పాటుచేసిన టోల్గేట్ డివైడర్ తరచు ప్రమాదాలకు కేరఫ్ గా మార డంతో రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు తొలగించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రమాదాలకు నిలయంగా ఉన్నటువంటి టోల్గేట్ డివైడర్ను తొలగించడం వలన ప్రజల యొక్క ప్రాణాలను ప్రమాదాలనుండి కాపాడినట్టులే అని అన్నారు మంత్రి చోరువతో వేగవంతంగా జరుగుతున్నటువంటి సుందరీ కరుణ పనులతో రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ముస్తాబు కాబోతుందని మరికొద్ది రోజుల్లో ఎల్కతుర్తి ముఖచిత్రం రూపురేఖలే మారిపోతాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు మాజీ అధ్యక్షులు సుఖినే సంతాజీ సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి), తంగేళ్లపల్లి కొమురయ్య శ్రీనివాస్, సారయ్య బత్తిని రవీందర్, రత్నాకర్ రావు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కమిటీ వేములవాడలో సంఘ భవనంలో సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**



తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అధ్యక్షతన వేములవాడ మున్నూరు కాపు సంఘ భవనం లో జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమావేశం ఏర్పాటు చేయడమైనది ఇట్టి సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు విస్తృతంగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది కావున రాష్ట సమావేశలు హైదరాబాదులో ఏర్పాటు చేయడం వలన అందరికీ కుల బాంధవులకు జిల్లా అధ్యక్షులకు ఇబ్బంది కలుగుచున్నది దీనిని దృష్టిలో ఉంచుకొని ఉత్తర తెలంగాణ ప్రాంతీయ ఉపకార్యాలయం వేములవాడలో ఏర్పాటు చేయుటకు నిర్ణయించటమయినది ఇట్టి తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదించడమైనది ఇట్టి సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు బాజినేని రాజేందర్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారా యణ తోట శంకర్ సాయిని పాపన్న రాష్ట్రయూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ మరియు కుల బంధువులు తదితరులు పాల్గొని జనవరి 19 ఆది వారం రోజున ఉదయం 11 గంటలకు వేములవాడ పట్టణం లోని తూర్పు మున్నూరు కాపు సంఘ భవనం లో ప్రారంభంత్స వం జిల్లా అధ్యక్షుల చేతుల మీదుగా జరుగును కావున 33 జిల్లా మండల గ్రామ కమిటీ సభ్యులు అందరు హాజరు కావాలని కోరుతున్నాం తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరి శంకర్ పటేల్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ముఖ్యఅతిథిగా పాల్గొని ఆట ప్రారంభించిన 21 వ వార్డు కౌన్సిలర్ నరాల శేఖర్**

**పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస్ చారి**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్**
వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం రోజున వేములవాడ పట్టణ 21వ వార్డ్ కౌన్సిలర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రికెట్ టోర్నమెంట్ను టాస్ వేసి ఆట ప్రారంభించారు. అలాగేవారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. అలాగే ఆటలో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వేములవాడ పట్టణ స్వర్ణకార సంఘ అధ్యక్షులు గిన్నెల శ్రీనివాసచారి మాట్లాడుతూ ముందుగా క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ కు మీ వెంట మేము ఉన్నామని సహకరించిన పట్టణ స్వర్ణకార స్పాన్సర్ లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ స్వర్ణకార అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కత్రోజు వెంకటేష్ కట్ట రమేష్ రంగు శ్రీనివాస్ చిలుముల అరుణ్ శ్రీరామోజు శివకుమార్ పొలాస సంతోష్ కనపర్తి కిరణ్ ఎర్రోజు మహేష్ తిప్పర్తి రాజేష్ తిప్పర్తి మహేష్ చిలుముల రాకేష్ పొలాస కృష్ణ ఇందూరి సుమన్ పొలాస సత్యనారాయణ కత్రోజు శ్రీకాంత్ కనపర్తి మంగేష్ గజ్జల హనుమయ చారి ఎర్రోజు నరసింహ చారి గజ్జల శ్రీనివాస్ కనపర్తి హనుమాన్లు చిలుముల రఘ కందుకూరి ప్రసాద్ తిప్పర్తి శ్రీధర్ శ్రీరామోజు సంతోష్ గిన్నెల సత్యం సహకరించిన స్పాన్సర్లకు పట్టణ స్వర్ణకార సభ్యులందరికీ అధ్యక్షులు గిన్నెల శ్రీనివాస చారి ధన్యవాదాలు తెలిపారు.

## జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు పటిష్టంగా ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు పటిష్ఠంగా చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ రెడ్డి నవోదయ ఆరవ తరగతిలో ప్రవేశ పరీక్ష కోసం లైన్ డిపార్ట్మెంట్స్ తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 18వ తేదీన నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే పరీక్షకు జిల్లాలో 14 సెంటర్లలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సెంటర్కు చీఫ్ సూపరింటెండెంట్ , డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మరియు ఇన్విజిలేటర్లను నియమించడం జరిగింది. అడిషనల్ కలెక్టర్ లైన్ డిపార్ట్మెంట్స్ అయినా ఎలక్ట్రిసిటీ, మెడికల్, పోలీస్, మున్సిపల్ వివిధ డిపార్ట్మెంట్స్తో సమావేశం నిర్వహించి పటిష్ఠమైన ఏర్పాట్లు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.
ప్రతి సెంటర్లోనూ విద్యార్థులకు సౌకర్యంగా త్రాగు నీరు ఏర్పాటు చేయవలనని మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచవలనని ఆదేశించినైనది. ప్రవేశ పరీక్ష సమయము ఉదయం 11:30 నుండి 1:30 వరకు ఉంటుందని తెలియజేశారు. నవోదయ ప్రవేశపరీక్షకు అన్ని రకాల ఏర్పాట్లను పటిష్ఠంగా పూర్తి చేయవలనని ఆదేశించడం జరిగింది.

## రాష్ట్రవ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి శోభ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



రాష్ట్రవ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి శోభ కనిపిస్తుంది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలు దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా వైష్ణవ ఆలయాలు శ్రీవారి నామ స్మరణతో మారిమోగిపోతున్నాయి. దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం తెల్లవారుజాము నించే స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన భద్రాచలం శ్రీరాములూరి ఆలయం, యాదాద్రి నరసింహస్వామి ఆలయం, వేములవాడ రాజన్న ఆలయం, హైదరాబాద్ లని వైష్ణవ ఆలయాలు, చిలకలూరి బాలాజీ ఆలయం, వరంగల్, కామారెడ్డి, నిజామాబాద్, బోధన్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, సిద్దిపేట్, సంగారెడ్డి, జహీరాబాద్, మెదక్, ధర్మపురి, కొండగట్టు, మహబూబ్నగర్, కరీంనగర్, జగిత్యాల, ఖమ్మం, మహబూబాబాద్, ప్రముఖ వైష్ణవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీవారి దర్శనానికి ఉత్తర ద్వారం నుంచి దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరం ద్వారం నుంచి ఆ శ్రీవారిని దర్శించుకుంటే ఏడాదంతా సుఖ సంతోషాలతో ఉంటామని భక్తుల విశ్వాసం, దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం తెల్లవారు జాము నుంచే వైష్ణవ ఆలయంలో దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఇటీవల తిరుపతిలో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకొని ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తులకు ఆ శ్రీవారి దర్శనం సులభంగా అందే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఆలయాల వద్ద పోలీస్ బలగాలను ఏర్పాటు చేసి క్యూ పద్ధతిలో భక్తులను ఆలయాలకు పంపిస్తున్నారు. భక్తులు కావలసిన మంచినీట సౌకర్యం ఏర్పాటు చేశారు, మరి కొన్నిచోట్ల ఏకాదశి ఫలహారం అందజేస్తున్నారు. నిజామాబాద్ బాలాజీ ఆలయంలో వైభవంగా జరిగాయి.

## కరెంటు తీగ తగిలి పాలేరు రైతు మృతి



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన కనుకం నాగయ్య వయసు :65 స%శీ%, గత 2 సంవత్సరాల నుండి అదే గ్రామానికి చెందిన బొక్కల ఇంద్ర సేన రెడ్డి బావి వద్ద వ్యవసాయ పాలేరు గా పనిచేస్తున్నాడు .రోజు వారి పని నిమిత్తం నాగయ్య తను పని చేస్తున్న పొలం దగ్గరికి సోమవారం రోజున ఉదయం మొక్క జొన్న పంట కి నీరు పెడుతుండగా కరెంటు తీగకు తగిలి షాక్ తో చనిపోవడం జరిగిందని గ్రామస్తులు తెలుపగా ముల్కనూర్ %వా×% సాయి బాబు గారు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ జరిపి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



**భీమదేవరపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్ :**
హనుమకొండ జిల్లా వేలేరు మండలం లోని ఇచ్చులపల్లి %ఎ/ా% కన్నారం గ్రామానికి చెందిన మీడిదొడ్డి స్వామి రాజు %ం/శీ% ఇజ్రాయేల్ తన వ్యవసాయ పనులను ముగించుకొని హన్మకొండ లో చదువుతున్న తన పిల్లలను సంక్రాంతి పండుగ సెలవులకి ఇంటికి తీసుకురావడానికి తన బైక్ పై మీడిదొడ్డి రమేష్ తో కలిసి వెళ్తు మల్లారం గ్రామ శివారులోకి వచ్చేసరికి కొత్తకొండ నుండి అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ దాటుతు%శీ%డగా ట్రాక్టర్ వెనుక డబ్బా స్వామి రాజు ఛాతి భాగం బలంగా లొ తగలాగా అదుపు తప్పి వెనకాలే వస్తున్న కారు కి బైక్ తగిలి ఇద్దరు కింద పడిపోగా స్వామి రాజ్ ఆపస్మరక స్థితి లొ ఉండగా వెంటనే 108 కి కాల్ చేయగా అంబులెన్సు లొ %ప్త్రఅని% హాస్పిటల్ కి తీసుకువెళ్లగా బైక్ నడిపిన స్వామీరాజ్ చికిత్స పొందుతు చనిపోయారు. సమాచార నిమిత్తం ముల్కనూర్ %ంఱ% గారు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బంజర తండా ప్రాథమిక పాఠశాల పిల్లలకు షూ ,సాక్స్ వితరణ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి :-**
నాగిరెడ్డి పెట్ మండలంలోని బంజారా తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన పబ్బ బాలాజీ గుప్తా దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి సుమారు ఎనిమిది వేల రూపాయలతో విద్యార్థిని విద్యార్థులకు షూ, సాక్స్,ను శుక్రవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నునుగొండ సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా పిల్లలకు అందించారు అనంతరం పబ్బ బాలాజీ గుప్తా మాట్లాడుతూ గతించిన తమ తల్లిదండ్రులైన పబ్బ వరలక్ష్మి, శంకరయ్య గుప్త జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పేద విద్యార్థిని విద్యార్థులకు తమ తల్లిదండ్రుల పేరిట తోచినంతలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ఈ సంవత్సరం నాగిరెడ్డిపేట మండలంలోని బంజారా తాండ డిఎస్టి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పబ్బ బాలాజీ గుప్తా దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అందించామని తెలిపారు అందుకు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తు ప్రతి సంవత్సరం ఇలాగే అందించే విధంగా మీ తల్లిదండ్రుల ఆశిస్సూ మీకు ఎల్లవేళలా ఉంటాయని దీవించారు.

## వాహనాలకు అతికించిన రహదారి భద్రత పోస్టర్లు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తేదీ 10-01-2025 శుక్రవారం నాడు బాన్సువాడ మరియు కామారెడ్డి లో వాహనాలకు రహదారి భద్రత పోస్టర్లు అమర్చడం జరిగింది. వాహదారులందరు రహదారి నియమాలు పాటించాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారి జె. శ్రీనివాస్, నాగలక్ష్మి, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి కె. బిక్షపతి, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హెూమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

## ఐకెపి-వివోపి ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కామారెడ్డి పరిధిలోని కళాభారతిలో నిర్వహించిన ఐకెపి-వివోపి ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ, మాట్లాడుతూ, వివోపి చేసినటువంటి పోరాటాలు ఎన్నో కావున మా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, వివోఏ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ గౌస్ ఖాన్,వివోఏ ఉద్యోగుల సంక్షేమ సంగం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మనోజ్ శివరాం నాయక్, జిల్లా మండల కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం అమలు చేయడంలో భాగంగా అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి 140 డివిజన్, ఓల్డ్ నేరేడ్మెట్ ప్రాంతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జి.హెచ్.ఎం.సి) అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నియమించిన రిసోర్స్ పర్సన్స్ (ఆర్.పి లు) ఇంటింటి తిరిగి అర్హుల జాబితా తయారు చేస్తున్నారు. ఇందులో ప్రాథమికంగా, గృహనిర్మాణానికి అర్హులైన వ్యక్తులను గుర్తించడానికి వారి ఆర్థిక స్థితి, కుటుంబ పరిస్థితులు, భూమి లేదా ఇల్లు లేని పరిస్థితి వంటి వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమాచారాన్ని సేకరించిన తర్వాత, ప్రభుత్వం నిబంధనల ప్రకారం తుది జాబితాను ప్రకటించి, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీకి అర్హులైన వారికి అందజేయనున్నారు.

## మైనార్టీ కుటుంబానికి పెళ్లి ఖర్చులు నిమిత్తం 10000 ఆర్థిక సాయం

### ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటా పిట్టల నాగరాజు




మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి.

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా... ఆయన అనుచరులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వినాయక నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం మైనంపల్లి జన్మదిన సందర్భంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ ఒక నాయకుడి జన్మదిన పదిమందికి ఉపయోగకరంగా ఉండేటట్లు జరుపుకోవడాన్ని పలువురు ప్రజలు అభినందించారు అన్నారు. నీరు పేదలకు అనునిత్యం అండగా ఉండే మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో జీవించాలని మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని పిట్టల నాగరాజు భగవంతుడుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శ్రీనివాసుడి కళ్యాణం..

### పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

పఠాన్ చెరువు లోగల జెపి కాలనీలో ఏర్పాటు చేసిన "శ్రీశ్రీశ్రీ శ్రీనివాస" కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ . స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీనివాసుని కళ్యాణం కనుల పండువగ జరిగింది. అనంతరం "శ్రీనివాసునికి" ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రాసదములను పుచ్చుకున్నారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సీసాల రాజు, సీనియర్ నాయకులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, స్థానిక సీనియర్ నాయకులు, నివాహకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరు మల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలు గు ప్రజలందరు భక్తి, శ్రద్దలతో పవిత్రంగా ఈ వైకుంఠ ఏకా దశి పండుగను జరుపుకుం టారన్నారు. ఈ ఒక్క ఏకాద శి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకున్నందున దీని ని ముక్కోటి ఏకాదశిగా జరుపుకుంటారన్నారు.ముక్కోటి దేవతల ఆశీర్వాదం తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యా లతో సంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని ఆ శ్రీవారిని వేడుకున్నట్లు తెలుపుతు తెలుగు రాష్ట్రాల ప్రజలంద రికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

### పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి మాభూమి

కెపిహెచ్బి 7 ఫేస్ ,4 ఫేస్ కాలనీ అఖిల భారత యాదవ మహాసభ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ కేపీహెచ్బీ యాదవ సంఘం సభ్యులు వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ నాగరాజు యాదవ్, ఏ వెంకటేశ్వర్లు యాదవ్ రిటైర్ పోస్ట్మాస్టర్, టి వెంకటయ్య యాదవ్ రిటైర్ ఆర్మీ, డి రవి శంకర్ యాదవ్ ఎస్ వి కిరాణా స్టోర్స్ ప్రొప్రైటర్, బి గిరి యాదవ్ ధరణి ట్రావెల్స్ ప్రొప్రైటర్, ఎస్ వి రమణ యాదవ్ 114 వార్డు మెంబర్ బిల్డర్, ఏ రమణయ్య యాదవ్ పోస్టల్ డిపార్ట్మెంట్, మరియు యాదవ సంఘం సభ్యులు అందరూ ప్రతి ఏటా యాదవుల ఐక్యత కోసం యాదవ్ వనభోజనాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఐకమత్యమే మహాబలం అని అన్నారు కులమే బలం ఐక్యంగా ఉంటే యాదవులకు, బీసీలకు రావాల్సిన వాటా విద్య వైద్యం ఉద్యోగం వ్యాపార రాజకీయ సామాజిక న్యాయం కోసం అందరినీ ఏకం చేస్తూ ప్రతి ఏటా ఘనంగా యాదవుల వనభోజనాలు మరి అదేవిధంగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించడం కెపిహెచ్బి యాదవ సంఘం సభ్యులు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. వారందరికి కూడా బేరి రామచందర్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. కెపిహెచ్బి యాదవ్ సంఘం ఆదర్శంగా తీసుకొని ప్రతి గ్రామంలో కాలనీలో నియోజకవర్గం స్థాయిలో జిల్లా స్థాయిలో యాదవ్ సంఘం బీసీ సంఘాలు కృషి చేయాలి అని అన్నారు. ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి దామాషా పద్ధతిన యాదవులకు బీసీలకు రావలసిన వాటిని చేజిక్కించుకోవాలని అన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ నుండి సర్పంచి ఎంపీటీసీ జడ్పిటిసి కార్పొరేషన్ మున్సిపాలిటీ గ్రేటర్ హైదరాబాద్ లో కౌన్సిలర్లు వార్డ్ మెంబర్లు కార్పొరేటర్లుకు ప్రభుత్వము దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా బీసీల్లో ఎదుగుదలకు కృషి చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు భేరి రామచందర్ యాదవ్. కార్యక్రమంలో జోషి రాఘవేంద్ర శర్మ, ఆశయ్య గౌడ్, శంకర్ కురుమ, రఘు ముదిరాజ్, నాయి బ్రాహ్మణ నారాయణ, రజక సంఘం కిషోర్, యాదవ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలి

హయత్ నగర్ నీలగిరి వార్త జనవరి 10) :



సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో నివసించే ప్రజలు తమ స్వంత గ్రామాలకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని హయత్ నగర్ రాణా హౌస్ అధికారి పల్సం నాగరాజు గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, వారికి కొన్ని సలహాలు సూచనలు చేశారు. హయత్ నగర్ పోలీసు స్టేషను పరిధిలో కాలనీలో నివాస ముండే ప్రజలు గ్రామాలకు వెళ్లేటప్పుడు మీ ఇంట్లో విలువైన వస్తువులు బంగారం, వెండి అబరణాలను డబ్బులు బ్యాంకు లాంకరల్లో బధ్రపరుచుకోవాలని,లేనిచో ఇంట్లో రహస్య ప్రదేశంలో దాచుకోవాలని, మీ ఇంటికీ సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళ్లంను అమర్చుకోవడం మంచిదని,ఊరికి వెళ్లే సమయంలో పక్కన వాళ్లకు గాని స్థానిక పోలీసు లకు సమాచారం ఇవ్వాలని అని అన్నారు. మీ ఊరు లో గాని మీ కాలనీలో గాని ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషనుకు సమాచారం ఇవ్వాలని, లేదా 100కు ఫోన్ చెయ్యండని,మీ యొక్క ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలను వేసి మీ ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోవాలని, మీకు నమ్మకమైన వాచ్ మెన్లను పెట్టుకోవాలని,ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం లేకుండా చేసుకోవాలని, మరియు న్యూస్ పేపర్ పాల ప్యాకెట్ లు జమకాకుండా చూడాలి,,లేనిచో వాటిని గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడుతారని, మెయిన్ డోర్‌కి తాళ్లం వేసినప్పటికీ అవి కనిపించకుండా కటన్స్ తో కవర్ చేయడం లేదా సెంట్రల్ లాక్ కలిగిన మెయిన్ డోర్ యొక్క తాళ్లం కనిపించని విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మీ ఇంటి దగ్గర ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనించమని చెప్పడం మంచిదని,మీరు ఊరికి వెళ్లుతున్నప్పుడు మీకు నమ్మకమైన వాళ్లకు తప్ప వేరే వాళ్ళకు సమాచారం తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హయత్ నగర్ రాణా హౌస్ అధికారి పల్సం నాగరాజు గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ముత్యాల ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్ పరిధిలో గల విద్యానికేతన్ మోడల్ హైస్కూల్ నందు విద్యార్థినులకు మరియు అధ్యాపకురాళ్ళకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. ఈ పోటీలలో 25 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ, అధ్యాపకురాలు సత్యవతి, కరస్పాండెంట్ రామాచారి అలాగే ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 40 లక్షలతో సిసి రోడ్లు గ్రామపంచాయతీ పనులు అభివృద్ధి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రోత్సాహంతో మాజీ సర్పంచ్ సామ పద్మ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్

నవాబుపేట్ మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద నలభై లక్షల నిధులతో గ్రామ అభివృద్ధికి మాజీ సర్పంచ్ పద్మా వెంకట్ రెడ్డి గ్రామానికి సిసి రోడ్లు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ముహూర్తం చేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తిమ్మారెడ్డిపల్లి గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను సర్పంచి గెలిపించినప్పటి నుండి ఇప్పటివరకు గ్రామంలో ఇలాంటి సమస్యలను ఆయన ఎదుర్కొని పనిచేయడంలో ముందు ఉండడం జరిగిందని ఆమె పేర్కొన్నారు గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ ప్రజలకు ఎల్లవేళల పనిచేయడానికి నా కృషి ఉంటుందని పేర్కొన్నారు అదేవిధంగా తిమ్మారెడ్డిపల్లి గ్రామాన్ని అభివృద్ధి గతంలో తీర్చిదిద్దడానికి ఎల్లప్పుడూ కష్టపడి పనిచేస్తానని మాజీ సర్పంచ్ సామ పద్మ వెంకటరెడ్డి అన్నారు. కార్యక్రమంలో. ఎంపీడీవో అనురాధ ,కాంగ్రెస్ పార్టీ నవాబుపేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు . మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సునీత రాము యాదవ్



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా న్యూ మీర్జాలగూడ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదినోత్సవ వేడుకలు



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినోత్సవం సందర్భంగా నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్య కేక్ కట్ చేసి, జిహెచ్ఎంసి కార్మికులకు, పేదలకు దుప్పట్లను పంపిణీ చేసి, పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి అంటే ప్రజా సేవకు మారుపేరని, మైనంపల్లి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందించడమే కాకుండా ఏ కార్యకర్తకు ఆపద వచ్చిన వారికి పెద్దదిక్కుగా ఉండే మైనంపల్లి జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానుల నడుమ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, యాప్రాల్ చంద్రశేఖర్, చాకో, ఇందిరా ప్రియదర్శిని, గోకుల్ చిత్ర, కుట్టి శ్రీను, రాఘవన్, చెన్నారెడ్డి, బాబు, యాది, మహేష్, ఆంద్రూస్, విజయలక్ష్మి, ప్రభ, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలి

### నేరేడ్మెట్ సీఐ సందీప్ కుమార్




మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

సంక్రాంతి పండుగకు ప్రజలు తమ స్వస్థలాలకు వెళుతున్న నేపథ్యంలో వారిని అప్రమత్తం చేయడానికి నేరేడ్మెట్ పోలీసులు ఆటోల ద్వారా విస్తృత ప్రచారాన్ని ప్రారంభించారు. దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మైక్ ద్వారా కాలనీలో తిరుగుతూ ప్రచారం ప్రారంభించారు. పండగకు ఊరెళ్లే వారు తమ విలువైన వస్తువుల్ని ఇళ్లలో భద్రపరచవద్దని, తమ ఇంటిపై ఒక కన్నేసి ఉంచేలా పక్కింటికి వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి తోడు మరిన్ని జాగ్రత్తలు వివరిస్తూ ఆటో అన్ని వీధుల్లో ప్రజల్ని అప్రమత్తం చేస్తుందని సీఐ సందీప్ కుమార్ తెలిపారు.

హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 10)



టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ ఎల్బీనగర్ ఇన్చార్జ్ మధుయాష్కి గౌడ్ ను వనస్థలి పురం లోని పార్టీ కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన మణి శ్రీ.

## మహాత్మ జ్యోతిబాపూలే ప్రభుత్వ బాలికల పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 4వ, వార్డులోని అకస్మాత్తుగా, మహాత్మ జ్యోతిబాపూలే ప్రభుత్వ బాలికల పాఠశాలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బంది కలగకుండా చూడాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కోరిక, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పెట్టాలని ఆదేశించారు. అలాగే మెనూ ప్రకారం భోజనాన్ని ఆకు కూరగాయలను,గుడ్లు,పప్పు, ఉండేటట్టు చూడాలని, పాఠశాల సిబ్బందికి మంచినీటి సౌకర్యం కూడా ఉండేటట్టు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ పిడుగు మమతా సాయిబాబా, చాట్ల వంశీ, తయబసుల్తానా సలీం, లడ్డు ఇమ్రాన్,పాఠశాల ప్రిన్సిపాల్, మాధవి, స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్.**



నీలగిరి వార్త, కొండమల్లెపల్లి:
ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లెపల్లి మండలం పిల్య తండాలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా కళ్యాణ వేంకటేశ్వర స్వామి కళ్యాణం నందు మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తులిసిరామ్, పిల్లి పరమేష్ యాదవ్, నేనావత్ శంకర్ నాయక్, రావుల వెంకటేశ్వర్లు, రమావత్ దిప్ల నాయక్, బషీర్, సురేష్, కృష్ణ, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
స్థానిక కొండమల్లేపల్లి లో గల సాయి సిద్ధార్థ పాఠశాల నందు శుక్రవారం రోజున ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పర్వదినం యొక్క ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల యందు ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించినారు. తదనంతరం ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలసి భోగి మంటలు వేశారు. భోగి మంటలు వేస్తూ చుట్టూ విద్యార్థులు నిలబడి సంక్రాంతి పాటలకి డ్యాన్సులు వేస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్రావు ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్, రమేష్, రాణి, రేఖ, సఫియా, శశిరేఖ, మమత, తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు .రేషన్ కార్డులు ఇవ్వాలి

**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**




నీలగిరి వార్త గరిడేపల్లి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుచు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తైసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి, అనంతరం తహసీల్దార్ బండా కవిత కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో, చాలా గ్యారంటీలను రెండవ సంవత్సరం అవుచున్నా, ఇంతవరకు మొదలు పెట్టలేదని, మొదలు పెట్టిన గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయలేదని ఆయన అన్నారు. ప్రజలకు మాటలు చెప్పి మభ్యపెట్టకుండా అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారుఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, పోటు పూర్ణ చందర్ రావు, కుందూరు వెంకటరెడ్డి, యడ్ల అంజిరెడ్డి కొత్తగూడెం మాజీ సర్పంచ్, హుసేన్,తదితరులు పాల్గొన్నారు.

## గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మొదటి మున్సిపల్ చైర్మన్

దేవరకొండ నీలగిరి వార్త



ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని దేవాలయంలో వైకుంఠ నాధుని దర్శనాన్ని దేవరకొండ పట్టణానికి చెందిన దేవరకొండ మాజీ మొట్టమొదటి మునిసిపల్ చైర్మన్ కేతావత్ మంజ నాయక్ ఫుమిలి దంపతులు దేవాలయాన్ని సందర్శించి ఆలయంలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ద బడుతుందని నలగొండ జిల్లాలో ఇలాంటి దేవాలయం లేదని కొండపై నిర్మించిన దేవాలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుందని దేవాలయ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం దేవాలయంలో పురోహితుల ఆశీర్వాదాన్ని పొంది తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న దేవరకొండ ఎమ్మెల్యే

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొండమల్లెపల్లి మండల పరిధిలోని వర్ధమాన గూడెం పీల్యా తండా గ్రామాల్లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైనారు. స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజి ఎంపీపీలు రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, గోవింద్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజక



వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజి పిఎసిఎస్ వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, మాజి జడ్పీటీసీ సలహా దారుడు యుగంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధా కర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ్య నాయక్, మాజి సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కోట్ల జగదీష్, పాక అనిల్ కుమార్, వర్ధమాని గూడెం వెంకన్న పాల్గొన్నారు.

## శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**మేకల శ్రీనివాసరావు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హెచ్పీసీఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల యొక్క వేతనాలను తక్షణమే పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల ఎఐటియుసి అనుబంధం ఐదవ రోజు సమ్మె లో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్వోకు కు మరియు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల కడుపు మంట ట్రాన్స్ పోర్ట్ యజమానికి అర్థం కావడం లేదని వారి ఓపిక నశిస్తే జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ఘాటుగా హెచ్పీసీఎల్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యాలను ఉద్దేశించి విమర్శించారు. డ్రైవర్ల వేతనాలు పెంచడంలో యాజ



మాన్యం నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని, కనీసం శాంతి యుతంగాసమ్మె చేసే హక్కు లేదని నిరసన తెలపడానికి వీలులేదని దౌర్జన్యానికి పాల్పడుతున్న యాజమాన్యం చర్యలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని ఆయన అన్నారు. జీతభత్యాలను పెంచి ఇతర సమస్యలను పరిష్కరించుకుంటే పోరాటానికి సిద్ధమవుతావని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, హెచ్పీసీఎల్ ట్యాంక్ డ్రైవర్ల అధ్యక్షులు ఎస్కే బాబా, కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఆల్ టాంకర్స్ డ్రైవర్స్ అందరు పాల్గొన్నారు.

## కల్మల్ చెర్వు హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం

నీలగిరి వార్త గరిడేపల్లి
గరిడేపల్లి మండలం, కల్మల్ చెరువు గ్రామంలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు కలెక్టర్ గా, డీఈవోగా, అధికారులుగా ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలను పోషించి అలరించారు అనంతరం వివిధ పాత్రలో పోషించినవారికి బహుమతులుఅందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ ఆలోచన విధానానికి అనుగుణంగా పిల్లలు ఉన్నత చదువులు చదివి గొప్ప ప్రయోజకులు కావాలని కొనియాడారు. పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం వలన విద్యార్థులలో చదువుతోపాటు స్వీయఅనుభవం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు తాము పోషించిన పాత్రలను నిజజీవితంలో సాధించేందుకు స్వీయ అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం జరుపుకుంటారని, ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు పిల్లలు వారి వారి విధులను క్రమశిక్షణ పద్ధతిలో నడిపి



స్తున్న అధ్యాపక బృందానికి, స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమానికి సహకరించిన స్కూల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తొగరు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జె.రవి, డి.వెంకట్ రెడ్డి, ఎన్.జగన్,.పుష్పలత, సి హెచ్.విజయ కుమారి, బి.నాగయ్య,బి.సైదిరెడ్డి, జి.విజయలక్ష్మి, జి.ఎల్లయ్య, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా పేరుపాక నిర్మలాదేవి

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఊరుగొండ శ్రీనివాసులు**

దేవరకొండ నీలగిరి వార్త
జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా మిర్యాలగూడకు చెందిన సామాజిక ఉద్యమకారురాలు , తరంగాలు పత్రిక ఎడిటర్ పేరపాక నిర్మలాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవరకొండకు చెందిన ఊరుగొండ శ్రీనివాసులు లను నియమస్తూ ఉత్తర్వులను అందజేసినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య, పాముల నారాయణలు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బలమైన లీగల్ ప్రొసీజర్ తో ముందుకు పోతున్న జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయాలని వారు ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఎన్ హెచ్ ఆర్ సి నల్గొండ జిల్లా అధ్యక్షురాలు పేరపాక నిర్మలాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరుగొండ శ్రీనివాసులు మాట్లాడుతూ తమకు




ఇచ్చిన ఈ బాధ్యతలను నీతి, నిజాయితీతో నిర్వహిస్తామని, పేద ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంస్థ బలోపేతం కోసం పనిచేస్తామని అన్నారు. నల్గొండ జిల్లాలోని అన్ని మండల కమిటీల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకనపల్లి రాము, మీదింటి శివ వీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తోట రాజయ్య, పాముల నారాయణ, రాష్ట్ర కార్యదర్శి గూడూరు మాంచాలక్క, బొమ్మిడాల మురళిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరి ఇరువురి నియామకంతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సామాజిక ఉద్యమకారులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నగరంలో ముస్లిం మైనారిటీ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన ముస్లిం మైనారిటీలు మత పెద్దలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేవరకొండ లో ప్రధానంగా ఈద్గా, ఖబ్రస్తాన్ మరియు ఉర్దూ మీడియం, మదర్సలో ఉన్న పలు పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కొత్త షాది ఖానా, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామన్నారు. అదేవిధంగా ఉర్దూ ఇంటర్ కళాశాల మరియు ముస్లింల మృతదేహాలకు తీసుకెళ్లే (అంతిమ వాహనం) వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఎమ్ ఏ సిరాజ్ ఖాన్, మహ్మద్ ఆబిద్ అలీ, ఖాజా ఖైరత్ (సలీమ్), మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖదీర్ (సాలర్), డైరెక్టర్ సయ్యద్ దస్తగిర్, మహ్మద్ షబ్బీర్, మహ్మద్ సలీమ్, ఖాజా మైనోద్దీన్, ఎస్ కె బురాన్, మహ్మద్



ముజీబ్, మహ్మద్ ఫయాజ్,సయ్యద్ మొయిన్ పాషా , మహ్మద్ అతీఖ్,మొహమ్మద్ ఇక్రం, మహ్మద్ షఫీ, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ ఫైజాన్. మహ్మద్ బాబా, పాల్గొన్నారు.

## శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు



నీలగిరి వార్త, సూర్యాపేట:-
మహా విష్ణువు కు ప్రీతి కరమైన రోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్ లో గల శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామిని నంది వాహనంపై శోభా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన పట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఉత్తర ముఖము గా భక్తులు స్వామివారి దర్శించుకుని ముడుపులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు..

## క్రీడా దుస్తుల బహుకరణ



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్
ఉపాధ్యాయుడు అంటే కేవలం బోధనకే పరిమితం కాకుండా సామాజిక దృక్పథంతో తాను పనిచేస్తున్న పాఠశాల పట్ల పిల్లల పట్ల ఆ చంచలమైన ప్రేమను కలిగి ఉండటం అభినందనీయమని మండల విద్యాధికారి శ్రీ సైదా నాయక్ పూర్వ ప్రధానోపాధ్యా యులు శ్రీ అంకతి అప్పయ్య అన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరక్కాయల గూడెం విద్యార్థులకు తన తండ్రి స్వర్గీయ రామినేని నర్సయ్య జ్ఞాపకార్థం రామినేని వీరస్వామి క్రీడా దుస్తుల్ని బహుకరించారు.విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి తల్లి దండ్రులు గర్వపడే స్థాయిలో ఉండాలని పాఠశాల ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు ప్రతి ఒక్కరూ బడి మనదే బాధ్యత మనదే అన్న దృక్పథంతో పనిచేసే ప్రభుత్వ విద్యారంగం వికసిస్తుందని పేర్కొన్నారు రామినేని వీరస్వామి కి పాఠశాల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మునిసిపల్ అధికారులతో సమీక్ష సమావేశం

**నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ వై .సుదర్శన్**

దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ మున్సిపాలిటీ నందు మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ అధ్యక్షతన మునిసిపల్ నందలి అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయనైనది. ఆస్తి పన్నులు, నీటి కులాయిల బిల్లులు, వాణిజ్య లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని ఆదేశించారు. భువన్ సర్వే, పందులు, కుక్కలు మరియు కోతులు బెడద లేకుండా చూడాలని అధికారుల సూచనలు చేశారు. అదేవిధంగా ప్రజలు కూడా సహకరించి బిల్లులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని పట్టణ ప్రజలను కోరారు. అదేవిధంగా పట్టణంలో ని దుకాణాల ముందు చెత్త వేయకుండా చూసుకోవాలని వ్యాపార యజమానులకు కోరడం జరిగింది. ఇట్టి సమావేశం లో రెవిన్యూ ఆఫీసర్ ఆరిఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాకేశ్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చిరు వ్యాపారులు సహకరించండి

**దేవరకొండ ఎస్సై అజ్మీర రమేష్**



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని జాతీయ హరహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రోడ్డు కిరువైపులా తోపుడుబండ్ల చిరు వ్యాపారస్తులు సహకరించాలని ఎస్సై అజ్మీర రమేష్ మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ అన్నారు. దేవరకొండ సి .ఐ. నరసింహులు, మున్సిపాలిటీ కమిషనర్ సుదర్శన్ ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ అజ్మీరా, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డు లో రోడ్డు కిరువైపులా గల చిరు వ్యాపారస్తుల కోసం వైట్ లైన్ మార్కు వేసి మార్కు లోపల వ్యాపారాలు చేసుకోవాలని అన్నారు. వైట్ లైన్ మార్కు దాటిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. రోడ్డు కిరువైపులా ఉన్న తోపుడుబండ్లను వెనకకు జరపాలని గత ఆరు నెలల నుండి హెచ్చరిస్తున్నామని ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా శుక్రవారం రోజు చిరు వ్యాపారస్తులకు సర్ది చెప్పి, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి వైట్ లైన్ మార్కు వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, నీలా సుమన్, రాము, పోలీస్ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



పాల్వంచ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియా లో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శుక్రవారం నాడు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు, భోగి పండ్లు కార్యక్రమాలను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కరస్పాండెంట్ జి. భాస్కరరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో సాంప్రదాయ పద్ధతిలో జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. అన్ని పండుగలు తిథి ఆధారముగా జరుపుకుంటామని, సంక్రాంతి పండుగను మాత్రం కాల గమనం ఆధారంగా జరుపుకుంటామని తెలియజేసినారు.సంక్రాంతి సూర్యునికి ప్రీతి పాత్రమైన పండుగని,అందుకనే సూర్యుని రంగు,రూపం పోలిన భోగిపండ్ల లో నాణెములు, అక్షింతలు, బంతి చేమంతి పూలరెమ్మలు కలిపి చిన్నపిల్లలపై పోస్తారని దీనివల్ల సూర్య భగవానుని ఆశీర్వాదం పిల్లలపై ఉండి ఆరోగ్యంగా ఉంటారనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. గంగిరెద్దు ఆటలు, హరిదాసు కీర్తనలు,ముత్యాల ముగ్గులు ఈ పండుగ ప్రత్యేకత లని తెలియజేసినారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రంగవల్లుల కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలచినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవముగా జరిగిన ముక్కోటి (వైకుంఠ)ఏకాదశి ఉత్తర ద్వార మహోత్సవము




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ధార్మిక,ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో వైభవముగా జరిగిన ముక్కోటి ఏకాదశి పూజా మహోత్సవము. ఈ కార్యక్రమములో భక్తులు విశేషముగా పాల్గొని దేవీదేవేరుల ఆశీస్సులు పొందారని కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యజ్ఞం సంపత్కుమార శర్మ (ప్రధానార్చకులు),సుతారి అంజయ్య (అధ్యక్షులు), బొంబోతుల రవీందర్ గౌడ్ (కార్యదర్శి), బెల్దె విశ్వనాథం (కోశాధికారి) మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొని మరియు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## కొక్కిరేణి పిఎసిఎస్ సొసైటీ అటెండర్ మిట్టగనుపుల లచ్చయ్య అనారోగ్యంతోమృతి

### 5000/ రూపాయల ఆర్థిక సాయం చేసిన సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 10



మునగాల:మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో పిఎసిఎస్ సొసైటీలో గత 30 సంవత్సరాలుగా అటెండర్ గా పనిచేసిన మిట్టగడుపుల లచ్చయ్య గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిన్న రాత్రి చనిపోవడం జరిగింది. ఆయన భౌతికకాయానికి పూలదండ వేసిన సొసైటీ చైర్మన్ చందా చంద్రయ్య, మాజీ చైర్మన్ మెదరమెట్ల వెంకటేశ్వరరావు,లు మాట్లాడుతూ.. కొక్కిరేణి గణపవరం, తిమ్మారెడ్డి గూడెం,గ్రామాలలో రైతులతో సమన్వయంగాఉంటూ పని చేసేవాడు. ఈ మూడు గ్రామాల రైతులు అతనిని బ్యాంకు లచ్చయ్య, అనిపిలిచేవారు.వీరి మరణం తీవ్ర లోటుగా భావిస్తూ వారికివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.అనంతరం కొక్కిరేణి కోపరేటివ్ సొసైటీ ద్వారా వారికుటుంబసభ్యులకు రూ.5,000/-లు ఆర్థిక సహాయం చేశారు,ఇట్టి కార్యక్రమంలో ఇన్చార్జి సీఈవో గల్లా సుధాకర్, పున్న గణేష్, ప్రవీణ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు నిడిగొండ శంభయ్య, పచ్చిపాల శ్రీను, యర్రం ఉపేందర్ రెడ్డి, దైద వెంకయ్య, సి.పి.ఎం మండల, నాయకులు నందిగామ సైదులు, రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ రావులపెంట వెంకన్న,రావులపెంట బ్రహ్మం, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చిన్న సైదులు,వ్యవసాయకార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ములకలపల్లి సైదులు, ములకలపల్లి నాగరాజు, నందిగామ చిన్నరాములు. రావులపెంట శ్రీను,మంద నాగయ్య, మరియువారికుటుంబ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## ముందస్తుగా సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు

### విద్యతోపాటు విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలను నేర్పటం అభినందనీయం

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జూలియానా

### పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి ఉషారాణి



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 10

మునగాల:విద్యాలయాలు ఘనంగా జరుపుకున్న రంగోలి ఉత్సవాలురానున్న సంక్రాంతి సందర్భంగా సాయి గాయత్రి విద్యాలయలో ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో సుమారుగా 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు సీనియర్ జూనియర్ సబ్ జూనియర్ కేటగిరిగా పోటీల నిర్వహించ బడ్డాయి ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ జులియానా, మరియు క్యాషియర్ శ్వేత, బహుమతులను అందజేసి విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు క్రమశిక్షణ మరియు విధేయత ప్రాధాన్యతని తెలియజేశారు,ఈకార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శ్రీమతి ఉష రాణి, ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, పాఠశాల ఏవో ఆర్ ప్రభాకర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ లెవల్ యూత్ ఫెస్టివల్‌లో గురుకుల డిగ్రీ విద్యార్థులకు బహుమతులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ వరంగల్ తూర్పు కళాశాల %చీూా% యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ పి .మాణిక్య రేఖ ప్రోత్సాహంతో వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాలలో జరిగిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్ లో విద్యార్థులు పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు.. డిబేట్ లో పి. శ్వేత ,అక్షయ కి ద్వితీయ బహుమతి రాగా సోలో ఇన్స్ట్రుమెంట్ ప్లే లో %ఖ%.పవిత్రకి ద్వితీయ బహుమతి వచ్చిందిగ్రూప్ డాన్స్ లో పాల్గొన్న ఎస్ .స్వాతి ,డి .చైతన్య, ఎస్. శ్వేత ,బి. రేఖ ,కే .పావని, ఏ అంజలి కి తృతీయ బహుమతి రాగా డి. సాహితి,ఏ.. సాహితి ,పి. దేవిశ్రీ లకు క్విజ్ లో తృతీయ బహుమతి వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డా॥ %ఎ%.రాధిక వైస్ ప్రిన్సిపల్ డా॥ %వీ%.మమత ఇతర అధ్యాపకులు %చీూా% కో ఆర్డినేటర్ మాణిక్యరేఖను విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి మహోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వైకుంఠ దర్శనాన్ని దేవాలయ కమిటీ ఏర్పాటు చేశారు. ఉదయం మహిళా భక్తులతో కుంకుమార్చన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యేను సాలువతో ఘనంగా ఆలయ కమిటీ సన్మానించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తాను ప్రత్యేక శ్రద్ధ చూపుతానని హామీ ఇచ్చారు, దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణకు ప్రభుత్వ సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు, ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం, ఆలయంతోపాటు ప్రాంతీయ అభివృద్ధి కార్యకలాపాలను ముందుకు తీసుకువెళ్లాలని తన సంకల్పాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవాలయ అధ్యక్షులు ఆలంపల్లి నర్సింహా ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి శిరందాసు కృష్ణయ్య,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దొడ్డి వేంకటేశ్వర్లు, అనుబోలు శ్రీనివాస్ రెడ్డి,మాజి ఎంపీపీ గోవింద్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,పానగంటి మల్లయ్య,ఇమ్మడి భద్రయ్య, కర్నాటి పురుషోత్తం, దొడ్డి సుధాకర్,నక్క వెంకటేష్,శ్రవణ్ కుమార్,యువ నాయకులు సుభాష్ నాయక్,పట్టణ వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయం నందు పటేల్ రమేష్ రెడ్డి పూజలు



నీలగిరి వార్త, సూర్యాపేట:-



ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్థానిక వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ రమేష్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయం నందు ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు పటేల్ రమేష్ రెడ్డి దంపతులకు వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి దంపతులు ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామి వారిని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు మరియు అర్చకులు పటేల్ రమేష్ రెడ్డి దంపతులను శాలువాలతో సన్మానించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయం నందు భక్తుల సౌకర్యం చేసిన ఏర్పాట్లను ప్రధాన అర్చకులు పటేల్ రమేష్ రెడ్డికి వివరించారు. భక్తులు దర్శనం చేసుకోవడానికి ఆలయం నందు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్వామిని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మైసిగండి దేవాలయాన్ని సందర్శించిన యాదవ సంఘం నాయకులు



### దేవాలయంలో ప్రత్యేక పూజలు

### దేవాలయ కమిటీ ఘనంగా సన్మానం

### వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని దేవాలయం సందర్శన

దేవరకొండ నీలగిరి వార్త

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని యాదవ సంఘంతో పాటు మద్దెలమ్మ దేవాలయ నిర్వాహకులు శుక్రవారం మైసిగండిదేవాలయం చేరుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు దేవరకొండ మాజీ ఎంపీపీ నల్లగాస్ జాన్ యాదవ్, తిమ్మాపురం పిఎసిఎస్ చైర్మన్ కొండ శ్రీశైలం యాదవ్, నక్క వెంకటేష్ యాదవ్ ను శాలువాతో పూలమాలలు వేసి దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించింది .ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మనీ మాణిక్యమైనటువంటి దేవా లయంగా మైసిగండి విరజిల్లుతుందని తెలిపారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## కలకోవ బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామశాఖ ఎన్నిక

### గ్రామశాఖఅధ్యక్షులుగా బెల్లంకొండ చిన్న వెంకన్న ఏకగ్రీవఎన్నిక

### బి.ఆర్.ఎస్.పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీఅభివృద్ధికి సమిష్టిగా కృషిచేయాలి

### బి.ఆర్.ఎస్.మండలపార్టీ అధ్యక్షులు తొగరు రమేష్



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 10

మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామంలో బి.ఆర్.ఎస్. పార్టీనూతనగ్రామశాఖఏకగ్రీవ ఎన్నిక మండలఅధ్యక్షులు తోగరు రమేష్ ఆధ్వర్యంలో నూతన గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు, గ్రామ శాఖఅధ్యక్షులుగా బెల్లంకొండ చిన్న వెంకన్న,ఉపాధ్యక్షులు: దొంతగాని లింగయ్య, ఉపాధ్యక్షులు:తొండల లింగయ్య, కార్యదర్శి: మండవ వీరబాబు,సహాయకార్యదర్శిగా: ముదిగొండ సైదయ్య,సహాయకార్యదర్శిగా: అవిరేసి సోమయ్యలను ఎన్నుకున్నారు,ఈకార్యక్రమానికి బి.ఆర్.ఎస్. పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకరి అజయ్ కుమార్, మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్, తాడ్వాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, మండల ప్రధాన కార్యదర్శి ఎలక వెంకట్ రెడ్డి, మునగాల టౌన్ అధ్యక్షులు ఉడుం కృష్ణ, కాసాని మల్లయ్య గౌడ్, పనస వీరయ్య,అనంతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా మాసోత్సవాలు పురస్కరించుకొని ఆర్టియే కార్యాలయంలో ముగ్గుల పోటీ

### డిప్యూటీ కమీషనర్ డా శ్రీనివాస్ పుప్పాల

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



సంక్రాతి పండుగను రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ఆర్టియే కార్యాలయంలో కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ముగ్గుల పోటీలో పలువురు మహిళలు ఉత్సాహంతో పాల్గొని పలు రకాల ముగ్గులతో కార్యాలయంలో పండుగ వాతావరణం సృష్టించారు. ఈ ముగ్గులలో ఒక్కో ముగ్గు ఒక్కొక్క భద్రతా నియమాన్ని సూచిస్తున్నాయి. మద్యం సేవించి వాహనం నడపకూడదు, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సీటు బెల్ట్ ధరించడం,అతివేగం హానికరం వంటి భద్రతా నియమాలు సూచిస్తూ ముగ్గులు వేశారు. పోటీలో గెలుపొందిన మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులు మౌనిక, సంయుక్త, అనిత లు గెలుపొందారు. మరియు పోటీలో పాల్గొన్న అందరికి కన్సలేషన్ బహుమతులు కమీషనర్ శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యంవిఐ లు రమేష్ రాథోడ్, వేణుగోపాల్, కిషోర్ బాబు ఏయంవిఐలు ఉదయ్,శ్రావ్యలు ఇతర సిబ్బంది రామకృష్ణ, నర్మద, నరేందర్ పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లాలో చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సింధుశర్మ హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా టాస్క్‌ఫోర్సు దాడులు కొనసాగుతున్నాయని, ఇప్పటికే 65 బెండల చైనా మాంజా స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు. ఈ దారం ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో పక్షులు, ప్రజలు ప్రమాదానికి గురవుతారని తెలిపారు. చైనా మాంజా అమ్మితే ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా పడే అవకాశం ఉందన్నారు. మాంజాల విక్రయంపై 8712686112 నంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## కబురస్థాన్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 4వ, వార్డులో కబురస్థాన్ లోని పిచ్చి మొక్కల సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి పిచ్చి మొక్కలను మున్సిపల్ అధికారులతో వెళ్లి దగ్గరుండి శుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబా, చోట్ల వంశీ,తయాబ సుల్తానా సలీం, ఇమ్రాన్ లడ్డు, పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ప్రిన్సిపల్ జిల్లా సెషన్ జడ్జి యన్ ప్రేమలతను కలిసిన వేములవాడ ఏజిపి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సీనియర్ సివిల్ కోర్ట్ లో ఏజిపి గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా గౌరవ ప్రిన్సిపల్ జిల్లా సెషన్ జడ్జి జడ్జి యన్ ప్రేమలతని పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ కు జడ్జి శుభాకాంక్షలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి ఎంతో పవిత్రమైనది



నీలగిరి వార్త, సూర్యాపేట:-

వైకుంఠ ఏకాదశి ఎంతో పవిత్రమైందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చల్లా లక్ష్మీకాంత్ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా చల్లా లక్ష్మీకాంత్ ,శృతి దంపతులు ఉత్తర ముఖ ద్వారంగా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు స్వామి వారి శేష వస్త్రం కప్పి సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.

## శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు 27 డివిజన్ కార్పొరేటర్ దంపతులు చింతాకుల అనిల్ కుమార్, చింతాకుల జ్యోతి కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతాకుల సునీల్ కుమార్ వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ గోవిందరాజస్వామి ఉత్తరద్వారా దర్శనం చేసి వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగింది.

## సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ సెంటర్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా జిల్లా సహకారశాఖ అధికారి శ్రీమతి ఎం. నీరజ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు శ్రీ %జు.ఎ%. శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీఓ నీరజ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారికి నూతన అవకాశాలు ప్రోత్సాహం అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. %జు.ఎ%. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రత్యేక పాఠశాలలు విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పిల్లల సంతోషానికి కారణమైన ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు చాలా బాగా నిర్వహించారని అభినందించారు. ఈ సందర్భంగా బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కిరణ్ కుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీచింగ్ మరియు నాన్-టీచింగ్ సిబ్బందిని కూడా ప్రశంసించారు. సంక్రాంతి వేడుకలలో భాగంగా, భోగిమంటలు వెలిగించి, పండుగ ప్రత్యేకతను పిల్లలకు తెలియజేశారు. పిల్లలతో కలిసి భోగిపళ్లు పోసి, పల్లె వాతావరణంలో పండుగను జరుపుకున్నారు. అదనంగా, రంగవల్లులు వేసి పతంగులను ఎగురవేసి ఉత్సాహంగా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నేహాల్ గారు, స్కూల్ స్టాఫ్, విద్యార్థులు, మరియు ఇతర అతిథులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ది 18. 01.2025 శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం లో (భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా) వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు, ఈ కంటి పరీక్షలలో కేటరాక్టు కలిగినటువంటి వారిని వరంగల్ ఆసుపత్రి వారి సొంత వాహనములలో వరంగల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారు అంతేకాక వారికి ఉచిత మందులు, ఉచిత భోజన వసతి సౌకర్యము కల్పిస్తారు కావున ఈ శిబిరమునకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకుని రావాల్సిందిగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి తెలియపరిచారు. కావున రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉద్యోగులు హెల్త్ కార్డు కలిగిన పోలీసులు. జర్నలిస్టులు మరియు హెల్త్ కార్డు పై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు కూడా (హెల్త్ కార్డు కలిగిన) అర్హులే. మరియు ఉచిత పరీక్షలకు మాత్రమే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు అర్హులు.

## గోదావరిలో ఏరు (రివర్ ఫెస్టివల్) కార్యక్రమం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

శుక్రవారం నాడు రాత్రి గోదావరి పరిసరాలలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశానుసారం గోదావరి ఘాట్ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ మరియు గిరిజన వంటకాలు, గిరిజన కళాఖండాలు భక్తులు కొనుగోలు చేసుకుని అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలను తిలకించారు. ఈరోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఆశ్రమ బాలికల పాఠశాల భద్రాచలం, ఆశ్రమ బాలికల పాఠశాల రేగుబల్లి, ఆశ్రమ బాలికల పాఠశాల రామచంద్రన్న పేట, కొండలరావు అభినయ నాట్య బృందం, నాట్య కళాకారుని వరలక్ష్మి శిష్య బృందం, విజయలక్ష్మి నాట్య శిశు బృందం, శ్రీ వనం శ్రీముఖి కృష్ణ శబ్దం బాలికలు నటించిన నాట్యాలను చూపరులకు ఎంతో ఆకట్టుకున్నాయని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు కూడా ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులతో కలిసి తిలకించాలని ఆమె అన్నారు.

## శ్రీ సీతారాముల రాపత్తు ఉత్సవంలో భాగంగా నేడు డీఎస్పీ బంగ్లాలో రాపత్తు ఉత్సవం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో రామాలయ అర్చకులు సీతారాములవారికి రాపత్తు ఉత్సవం %ూూ% ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. రాపత్తు ఉత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలలో భద్రాచలం %ూూ% విక్రాంత్ కుమార్ సింగ్ %×ూ% పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలలో భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్, %=ఋూ% దామోదర్ రావు, %ఋూ% రవీందర్ రెడ్డి, భద్రాచలం పట్టణ %జ×% సంజీవ రావు, %జ×% నాగరాజు రెడ్డి, %ూ×% లు %ూఎచీ% రావు, విజయ లక్ష్మి, ట్రాఫిక్ %ూ×% మధుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

### గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మేయర్ సర్కిళ్ల, వార్డుల వారిగా ఆస్తి, పన్నుల సేకరణ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, నివాస గృహాలు వాణిజ్య సంస్థల నుండి వసూలు చేసిన పన్నుల వివరాలు వార్డుల వారిగా అడిగి తెలుసుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.114 కోట్ల 44 లక్షల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటి వరకు కేవలం 42 కోట్ల 59 లక్షల రూపాయలు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్ధంగా సమష్టిగా కృషి అన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి ఎట్టిపరిస్థితుల్లోనూ ఈనెల చివరి నాటికి 60 శాతం పన్నుల సేకరణ జరగేలా అంకితభావంతో కృషి చేయాలన్నారు. అందుకు రోజువారీ, వారం వారిగా లక్ష్యాలను బిల్ కలేకర్లు, వార్డు ఆఫీసర్లు, ఆర్ ఐ లకు కేటాయించి, లక్ష్యాన్ని సాధించేలా ఆర్ ఓ లు, ఉప కమిషనర్లు, అదనపు కమిషనర్ నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో సమాంతరంగా నీటి పన్ను సేకరణ పై శ్రద్ధ వహించాలన్నారు.

బిల్ కలెక్టర్లు కోరిన మేరకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పన్నుల సేకరణలో టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, పి ఓ ఎస్ మెషిన్లు మరమ్మతులు, మెషీన్లు అన్ని డివిజన్లలో అందుబాటులో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఐటి మేనేజర్ ను మేయర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్షిస్తూ ఇప్పటివరకు జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో 93 శాతం సర్వే పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న, డివిజన్లలో లేనివారిని పిలిపించి వివరాలు సేకరించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని మేయర్ అన్నారు. ఈ సమీక్షలో అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు కృష్ణ రెడ్డి, రవీందర్, పన్నుల అధికారి శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేష్, ఆర్ ఓ లు శ్రీనివాస్, శహజాది బేగం, యూసుఫ్ ఉద్దీన్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష ఆధ్వర్యంలో లక్ష సంతకాల సేకరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ లోని అజం జాహీ కార్మిక భవన పరిరక్షణ కోసం నేడు అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ స్థానిక మంత్రి గారి భర్త గారు ఇదే కార్మిక భవన స్థలాన్ని ఒక బడా వ్యాపారవేత్త నిర్మించనున్న కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. అప్పుడు వరంగల్ భారతీయ జనతా పార్టీ నాయకులు ఇతర వివిధ పార్టీల నాయకులు అందరూ కలిసి ఆ యొక్క పనులను అడ్డుకున్నప్పుడు కొండ మురళి గారు అది కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నారన్న విషయం తెలవదు, కార్మికుల కోసం నేను ఎల్లవేళలా శ్రమిస్తా వారికోసం నా సొంత డబ్బులతో భవనం నిర్మిస్తానన్నాడు. అప్పుడు అందరం స్వాగతిచ్చాం. కానీ ఇప్పటికీ ఏ ఒక్క పనులు ప్రారంభం కాగా అదే బడా వ్యాపారవేత్తకు సలహాలు సూచనలు అందిస్తూ హైకోర్టు నుండి స్టే తెచ్చుకునే విధంగా అధికార అహంతో వారికి సలహాలు ఇస్తున్న విషయం తెలిసి నేడు అఖిలపక్ష ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష సంతకాలు సేకరించి అదే హైకోర్టు వరకు భారతీయ జనతా పార్టీ కార్మికులతో కలిసి కార్మికులకు చెందే విధంగా పోరాడుదాం.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ కార్మిక భవన పరిరక్షణ కమిటీ సభ్యులు ఆకెన వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల లక్ష్మణ్, డాక్టర్ కొణతం కృష్ణ, గంగుల దయాకర్, గంజి సాంబయ్య మాటేటి అశోక్ కుమార్ బిజెపి ముఖ్య నాయకులు కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా




భద్రాచలం టౌన్ నీలగిరివార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భద్రాచలం నియోజకవర్గం ఆశా వర్కర్లు భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే తో ఫోన్లో మాట్లాడి వారి సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని హామీ తీసుకొని ఎమ్మెల్యే పి ఎ కి మెమోరాలను అందించారు, అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశాపురం వర్కర్ల తో వెట్టి చాకిరి చేపిస్తున్నారని ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు మరియు 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ హామీని నేటికి అమలు చేయలేదని ఈ సంవత్సర కాలంలో ఆశా వర్కర్లు మండల జిల్లా రాష్ట్రస్థాయిలో అనేకమంది అధికారులను ఎమ్మెల్యేలను మంత్రులను కలిసి వారి సమస్యలను వెలుగుచ్చారని నేటికీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు తదితర సమస్యల పైన ఖచ్చితమైన నిర్ణయం చేయలేదని వచ్చే ఫిబ్రవరి మాసంలో జరిగే అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే కూడా ఒత్తిడి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు, లేకుంటే రానున్న కాలంలో ఆశ వర్కర్ల సమస్యపై సిఐటియు ఉధృతమైన పోరాటం నిర్వహిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నాయకులు గడ్డం స్వామి, వై వి రామారావు, ఆశ నాయకులు, శిరోమణి, చంద్రకళ, చిన్నక్క, భాగ్య, సుజాత, విజయలక్ష్మి, సుజాత, హైమా, చెల్లెమ్మ, అన్నపూర్ణ, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి




భద్రాచలం టౌన్ నీలగిరివార్త

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



భద్రాచలం నీలగిరి వార్త :

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యాలయంలో భోగి సంక్రాంతి మరియు బొమ్మల కొలువ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ తెలిపారు విద్యతో పాటు మన తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని ఈ వేడుక నిర్వహించాలని అన్నారు పాఠశాలలో చదివి విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు దేశభక్తి మన సంస్కృతి పై కనీస పరిజ్ఞానం ఉండేలా ప్రత్యేక కార్యక్రమాలు ఏటా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు వేసి బొమ్మల కొలువు చేసి విద్యార్థులను అలంకరించి భోగి పళ్ళు పోశారు రంగవల్లు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప, ఇంచార్జ్ సాంబలక్ష్మి మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముత్తారం జడ్పీ ఉన్నత పాఠశాల నందు సైన్స్ ల్యాబ్ గదికి శంఖుస్థాపన



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 10.

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంజూరి మేరకు ముత్తారం జడ్పీ ఉన్నత పాఠశాలకు సైన్స్ ల్యాబ్ గదికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య ఆధ్వర్యంలో శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్, మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పనితి పాపారావు, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బత్తిన పుల్లయ్య, దేవాలయ కమిటీ సభ్యులు చెన్ను అమ్మయ్య, కాకి వీరభద్రం, షేక్ నూరు సాహెబ్, పొదిలి నారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తుళ్ళూరు బోస్, సేవాదళ్ అధ్యక్షుడు పర్నకొల నరేష్, ఏటుకూరి నాగయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రాల సతీష్, మాజీ ఎంపీటీసీ సరస్వతి, బోసు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా గౌరవ భద్రాచల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ని, మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, హోటల్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి, పట్టణ ప్రముఖులు దొనకొండ ప్రసన్న, ఎండి నవాబ్ తదితరులు.

## ఏజెన్సీ దళితులను కొండ గిరిజనులుగా గుర్తించాలి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

స్థానిక అయ్యప్ప కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం డేగల శివ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ..... ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న దళితుల్ని కొండ గిరిజనులుగా గుర్తించి వారికి అన్ని రకాల హక్కులను, అవకాశాలు ప్రభుత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందల ఏళ్లుగా దళితులు కాయా కష్టం చేస్తూ శ్రమజీవులుగా గిరిజనులతో పాటు జీవిస్తున్న దళితుల్ని కొండ గిరిజనులుగా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఏజెన్సీ దళితులను కొండ గిరిజనులకు గుర్తించేంతవరకు ప్రభుత్వంపై ఏజెన్సీ దళితులు ఏకతాటిపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన మహానాడు నాయకులు హుస్సేన్, శ్యాము, దెగల వంశి, సాయి తేజ, శ్రీశాంత్, ప్రభాకర్, బర్ల రామకృష్ణ, సామేలు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద అవుట్డోర్ బ్యాట్మెంటన్ టోర్నీ



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచల పట్టణంలోని కుంజా ధర్మా ఇంటివద్ద (భగవాన్ దాస్ కాలనీ) ఈరోజు నుండి మూడు రోజులు పాటు అనగా10,11,12 తేదీలలో స్వామి వివేకానంద అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నీ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మొత్తం 64 టీమ్‌లతో ఉల్లాసంగా ఉత్సాహంగా పోటాపోటీగా జరగనున్న టోర్నీ. మూడు రోజులు పాటు జరిగే టోర్నీలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు నుండి 10 గంటలకు వరకు జరగనున్న బ్యాడ్మింటన్ మ్యాచ్ లు.